మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఆల్‌టైం రికార్డ్

- రాష్ట్రంలో 153లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది
- 18వేల కోట్లతో 21లక్షల మందికి రుణమాఫీ చేశాం
- వరికి మద్దతుగా రూ.500బోనస్ అందజేశాం
- రైతు సదస్సులో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త: స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ ఏరాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని ఇది ఇప్పటి వరకు ఉన్న జీవిత కాల రికార్డు అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అగుచున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండగ, నవంబర్ 30న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. స్టాళ్లను పరిశీలించిన అనంతరం నీటి పారుదల శాఖ మంత్రి రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతూ దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందన్నారు. అందుకే రైతులు పండగ చేసుకుంటున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి, సన్న రకం వరికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొంటుందని తెలియజేశారు. రైతు పండగ ఏర్పాట్లు, స్టాళ్లు చాల అద్భుతంగా ఉన్నాయనీ ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం వారి దక్షత అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి, వ్యవసాయ పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి అయిదు సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.18వేల కోట్లతో 21లక్షల మంది రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు . రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి,వాకిటి శ్రీహరి, చిట్టెం పర్ణికారెడ్డి, వీర్లపల్లి శంకర్, మేఘారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేశ్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

కట్టుదిట్టమైన భద్రత

- ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు
- ఎస్పీ జానకీతో కలిసి మల్టీజోన్ -2
- ఐజీ సత్యనారాయణ హెలీ ప్యాడ్ పరిశీలన

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం రైతు సదస్సుకు మహబూబ్‌నగర్ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి పర్యటనను పురస్కరించుకొని అమిస్తాపూర్ సభా ప్రాంగణంలో పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలకు సంబంధించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా, సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించడం,ట్రాఫిక్ మళ్లింపులు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలను తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీతో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లు, హెలీప్యాడ్‌ను -మిగతా4లో..

భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి జానకీ

ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి

- రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించాలి
- ఉమ్మడి పాలమూరులో 1.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం
- రూ.8.75కోట్ల బోనస్ చెల్లించాం..
- సమీక్షలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- పాల్గొన్న మంత్రి తుమ్మల, జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు

సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 29, ప్రభాతవార్త: ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని నూటి కి నూరుశాతం కొనుగోలు చేసి కేంద్రాల నుండి తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ 100 పూర్తి చేయాలని రాష్ట్ర పౌ రసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన మహబూబ్ నగర్ జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని జిల్లాకలెక్టర్ చాంబర్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డితో కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధుల తో వానకాలం ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే శనివారం లోపు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి చెల్లింపులు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని నూటికి నూరు శాతం కేంద్రాల నుండి తరలించాలని చెప్పారు.సన్న ధాన్యాన్ని ప్రోత్సహించాలని, రేషన్ కార్డుదారులందరికీ సన్నధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినందున రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించవలసి ఉందని తెలిపారు.అలాగే ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు చెల్లింపులు సైతం జాప్యం లేకుండా చేయాలని చెప్పారు. వనపర్తి ,గద్వాల, నారాయణపేట జిల్లాలలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కువగా ఉందని, తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సిన అవసరం ఉందని, అదే విధంగా చెల్లింపులు కూడా వెంటనే చేయాలని చెప్పారు. మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ ధాన్యాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని , ప్రైవేటు వ్యాపారస్తులు, మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో పాటు, బోనస్ కన్నా ఒక రూపాయి తక్కువకి కొనుగోలు చేయకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని అన్నారు.

- రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు మాట్లాడుతూ శని వారంలోపు పెండింగ్‌లో ఉన్నరైతులకు చెల్లించాల్సిన మొత్తం చెల్లింపులు చేయాలని,అలాగే ట్యాబ్ ఎంట్రీ సైతం పూర్తిచేయాలని చెప్పారు.
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం ఉన్న ధాన్యాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వెంటనే తరలించడంతోపాటు, చెల్లింపులు సైతం త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.
- మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో తరుగు ఎక్కువగా తీస్తున్నారని అన్నారు.
- దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సన్నధాన్యం అమ్మిన రైతులకు బోనస్ ఎక్కువగా పెండింగ్ లో ఉందని, త్వరగా చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఈ వానకాలం ఇప్పటివరకు సన్న రకం, దొడ్డు రకం కలిపి 333 కోట్ల రూపాయల విలువచేసే 126154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 18383 మంది రైతులు నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇప్పటివరకు 216.78 కోట్ల రూపాయలు చెల్లించగా, ఇందులో 8.75 కోట్ల రూపాయలు సన్న ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ధాన్యం సేకరణ అన్ని జిల్లాల కన్నా బాగుందని ,ప్రత్యేకించి సన్నధాన్యం సేకరణ సైతం మహబూబ్నగర్ జిల్లాలో బాగుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కొనుగోళ్లు, చెల్లింపులు సైతం బాగున్నప్పటికీ చెల్లింపుల విషయంలో ఇంకా త్వరితగతిన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి, నారాయణపేట శాసనసభ్యురాలు ఫర్నికా రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ,షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ,డి సి సి బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లతోపాటు, రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు, రెవిన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ డీకే అరుణ
- సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 29,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని పలు జాతీయ రహదారుల అనుసంధానం, సింగిల్ నుంచి డబుల్,డబుల్ నుంచి 4లేన్స్, 6లేన్స్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన పలు ప్రతిపాదనల ఎంపీ డీకే అరుణ కేంద్ర మంత్రికి సమర్పించారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతులు అందజేశారు. వినతులపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు అరుణ తెలిపారు.

కేంద్రమంత్రికి వినతి పత్రం అందజేస్తున్న ఎంపి డీకే అరుణ

ఇవీ ప్రతిపాదనలు..

- కల్వకుర్తి కరివెన((ఎన్‌హెచ్167(కే) కొత్త జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఈ హైవే అభివృద్ధిలో సోమశిల వద్ద కృష్ణనదిపై ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించాలని కోరారు. ఈ రహదారి నిర్మాణంతో హైదరాబాద్-తిరుపతి-చెన్నై మధ్య ప్రయాణం మరింత సులభతరం అవతుందని, అదేవిధంగా దూరభారం తగ్గుతుందని ఆమె వివరించారు.
- ఎన్‌హెచ్ 765పై ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు హైదరాబాద్ (ఓఆర్‌ఆర్)(తుక్కుగూడ జంక్షన్ నుంచి కల్వకుర్తి వరకు 57కి.మీ రహదారిని 4 నుంచి 6 లేన్లుగా మార్చాలని కోరారు. అలాగే ఎన్‌హెచ్ 765లో భాగంగా కల్వకుర్తి నుండి హాజీపూర్ (శ్రీశైలం రోడ్) వరకు 48 కిమీ రహదారిని 2 లేన్ల నుంచి 4 లేన్‌గా మార్చాలని ప్రతిపాదనలో పేర్కొన్నారు.

ఇవీ డబుల్ లేన్ కోసం..

నారాయణపేట జిల్లా మక్తల్ అసెంబ్లీ పరిధిలోని వనపర్తి -ఆత్మకూర్ (12 కి. మీటర్లు),మహబూబ్‌నగర్‌జిల్లా దేవరకద్ర అసెంబ్లీలోని ఎన్‌హెచ్-44 అనుసంధానంగా కురుమూర్తి ఆలయనం నుంచి మహబూబ్‌నగర్ వరకు 10.02కిలోమీటర్లు,నారాయణపేట జిల్లా మక్తల్ అసెంబ్లీ పరిధిలోని జక్లేర్ పెద్దజట్రం (వయా బిజ్జూరం (18కి.మీటర్లు), రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ అసెంబ్లీలోని మామిడిపల్లి నుంచి పాత జాతీయ రహదారి వరకు (11.06 కి.మీటర్లు), వికారాబాద్ జిల్లా కొడంగల్ అసెంబ్లీలోని మద్దూర్ భూనీడు (13కి.మీటర్లు), నారాయణపేట జిల్లా కొడంగల్ అసెంబ్లీ పరిధిలోని మద్దూర్ కనిమెట్ల వయా కాజీపూర్ వరకు(16 కి.మీటర్లు), నారాయణపేటజిల్లా మక్తల్ అసెంబ్లీలోని దండు మస్తీపల్లి (21 కి. మీటర్లు), నారాయణపేట జిల్లా మక్తల్ అసెంబ్లీ పరిధిలోని మరికల్ రాయికోడ్ (22కి.మీ), మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర ఎన్‌హెచ్ - 44 వరకు వయా పొన్నకల్ (15.30కి.మీటర్లు), మహబూబ్‌నగర్ అసెంబ్లీ పరిధిలోని కోడూర్ స్టేజి కోయిల్‌కొండ వరకు వయా మల్కాపూర్ (12.10కి.మీటర్లు) ఈ ప్రాంతాల్లో డబుల్ లేన్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు తయారు చేసి కేంద్ర మంత్రి సమర్పించినట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

- గత పాలకులు గొప్పలకు పోయి అప్పులు మిగిల్చారు
- అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిన పడేస్తున్నాం
- దేశంలో ఎక్కడా లేని రు.18వేల కోట్ల రుణమాఫి
- పాలమూరు రైతు సదస్సులో రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అమిస్తాపూర్ రైతు సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

భూత్పూర్,నవంబరు 29,ప్రభాతవార్త : సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతని,రైతును రాజును చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని,గత పాలకులు గొప్పలకు పోయి రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గత పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని విమర్శించారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రం తమ పాలనలో ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని స్పష్టం చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఈ నెల 28నుంచి నిర్వహిస్తున్న రైతుల పండుగ,రైతు సదస్సు రెండో రోజైన శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ అధ్యక్షతన ఏర్పాటైన సదస్సులో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈసదస్సుకు రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డితో పాటు వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం చేపట్టిన పది నెలల కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నేతృత్వంలో సహచర మంత్రివర్గ సహకారంతో దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులకు 18వేలకోట్ల రుణమాఫీచేసిన ఘనత సీఎం నేతృత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.వానాకాలంలో రికార్డుస్థాయిలో 66.7 లక్షల ఎకరాలలో వరిసాగు చేశారని,153లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయిందని చెప్పారు.వానా కాలం సన్న వరిసాగుకు రు.500 బోనస్ ఇచ్చామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీట వేసిందని,తమ ప్రభుత్వమేర్పడ్డాక మహిళలకు బస్సులలో ఉచిత ప్ర యాణం,రు.500లకే గ్యాస్ సిలెండర్,200యూనిట్ల వరకు ఉచిత విద్యు త్తు,రు.10లక్షల వరకు సర్కారు దవాఖానాలలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి బృహత్తర సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

చెప్పింది చేస్తాం..చేసిందే చెబుతాం :
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

రైతులు,ప్రజల్ని ఆశల్లో పెట్టి ఆశల పల్లకిలో ఉంచమని,తాము చెప్పింది చేసి చూపి..చేసిందే చెబుతామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టం చేశారు. రెండో రోజు రైతు సదస్సులో పాల్గొన్న ఆయన అనంతరం సమావేశంలో రైతులనుద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తమది రైతులకు మేలు చేసే ప్రభుత్వమని,ఓట్ల కోసమో,పవర్ కోసమో తాము పాకులాడడంలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రైతులు ఒకరిద్దరికి దక్కే రైతు బంధువద్దంటున్నారని, బోనసే కావాలంటున్నారని అన్నారు.బోనస్ వల్ల ఒక్కో రైతు ఖాతాలో రు.12వేల నుంచి 15వేల వరకు పడతాయని చెప్పారు.

ఫామ్‌ఆయిల్ సాగుతో రైతుకు ఆదాయం వస్తుందని,ఎకరాకు రెండు లక్షల ఆదాయం గడించొచ్చని పేర్కొన్నారు.ఫామ్ ఆయిల్ సాగు వల్ల రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందన్నారు.తొలి రెండు, మూడేళ్లు ప్రభుత్వమే పెట్టుబడి అందిస్తుందని,అంతర్ పంటలకు రైతులకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి తుమ్మల తెలిపారు. ఫామ్ అయిల్ వేస్తే ఇంటికొచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లిస్తుందన్నారు.రైతుది చేయి చాచి అడుక్కునే స్థితికాదని, పది మందికి దానం చేసే చేయిగా ఉండాలన్నారు. రైతులు ఆదాయం -మిగతా4లో..

రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 29 ప్రభాతవార్త : నేడు మహబూబ్ నగర్‌లో జరిగే రైతు పండగ సంబరాల సదస్సుకు జిల్లా నుంచి బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి రైతు పండుగ సంబరాలకు తరలి వెళ్లే రైతులకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు పండుగసంబరాలకు సీఎం ఏ రేవంత్‌రెడ్డి రానున్న నేపథ్యంలో,సదస్సుకు బయలుదేరే రైతులకు అన్నిరకాల ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. గ్రామాల నుంచి రైతులు బయలు దేరేందుకు బస్సులో ఏర్పాటుచేయాలని,వారికి ప్రయాణానికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఎంఏవోలు నోడల్ అధికారులుగా ఉంటారని ఆదేశించారు. రైతులకు మధ్యాహ్నభోజనంకోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.రైతులకు ఏవిధమైన ఇబ్బంది కలగకుండా,సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. సమావేశంలో జెడ్పిసిఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్‌డిఓ ఉమాదేవి, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

రైతు పండుగకు సీఎం

- నేడు సొంత గడ్డకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మహబూబ్‌నగర్ జల్లా అమిస్తాపూర్ రైతు సదస్సుకు హాజరు
- లక్ష మందికిపైగా రైతులతో సభ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అభికారం యంత్రాంగం

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు సదస్సుకు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ వద్ద గత రెండు రోజులుగా రైతు సదస్సు నిర్వహిస్తున్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా సదస్సు ముగింపునకు శనివారం సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రుణమాఫీ, పంట బోనస్, రైతులకు ఉచిత కరెంట్ అందిస్తుండగా నేడు రైతు భరోసాను కూడా ప్రకటించేఅవకాశం ఉందని తెలుస్తున్నది. ఈక్రమంలో నేటి సదస్సు అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది. సదస్సులో సుమారు 150వరకు స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆధునిక వ్యవసాయం, నూతన వంగడాలు, తక్కు పెట్టుబడి అధిక దిగుబడి, లాభాలు తదితరల అంశాలపై వ్యవసాయశాస్త్రవేత్తలు, ఉత్తమ, ఆదర్శ రైతులతో అవగాహన కల్పిస్తున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో సీఎం అమిస్తాపూర్‌కు చేరుకోనున్నారు. ఇప్పటికే హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లను పూర్తి చేయగా మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు అధికార బృందంతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. మల్టీజోన్ -2 ఐజీ సత్యనారాయణ, కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకీతో కలిసి పార్కింగ్, రూట్ మ్యాప్, భద్రత ,బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంబంధించి ఇప్పటికే కొడంగల్-నారాయణపేట- మక్తల్ -మిగతా4లో..

రైతులను నట్టేట ముంచినందుకా పండుగ సంబరాలు

- తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు మరోసారి దీక్షా దివస్ చేపట్టాలి
- వెయ్యి కాళ్ళ జెర్రిలాంటి ఆంధ్ర నాయకులను ఎదిరించిన చరిత్ర కెసిఆర్ ది
- దీక్ష దివస్ సాక్షిగా కెసిఆర్ పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడాలి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి క్రైమ్ నవంబరు 29 ప్రభాతవార్త : రైతులను నట్టేట ముంచినందుకా పండుగ సంబరాలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు శుక్రవారం దీక్షాదివస్ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశములో మొదట తెలుగుతల్లికి పూలమాలలు సమర్పించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కె.సి.ఆర్ కటౌట్ కు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఉద్యమకాలం నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ పలువురు ఉద్యమకారులు ప్రసంగించారు. ఈ సమావేశములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చావు నోట్లో తలకాయపెట్టి తెలంగాణ సాధించారని అన్నారు. సుదీర్ఘ ఉద్యమములో కె.సి.ఆర్ చేపట్టిన దీక్షదివస్ తెలంగాణ సకల జనులను ఏకం చేసిందని అన్నారు. దీక్షా దివస్ మరోసారి తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు చేయాల్సిన పరిస్థితి మరోసారి వచ్చిందని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం 10 ఏండ్ల అధికారంలో కె.సి.ఆర్ సంక్షేమ పథకాలలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని అన్నారు. అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక కె.సి.ఆర్‌ను నిత్యం తిడుతూ కె.సి.ఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు జేసిందని ప్రచారం చేస్తోందని వాస్తవంగా కె.సి.ఆర్ అధికారం కోల్పోయేనాటికి కేవలం 88వేల కోట్ల అప్పు మాత్రమే ఉన్నదని మరి కాంగ్రెస్ పార్టీ వచ్చిన 11నేలల్లో 85వేలకోట్ల అప్పూజేసిందని అన్నారు. కె.సి.ఆర్ రాష్ట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నిరసన చేపడుతున్న సమగ్ర శిక్షకులు

చిన్నచింతకుంట,నవంబరు 29 ప్రభాతవార్త : సమగ్ర శిక్షణలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం మండలకేంద్రంలోని మండల వనరుల భవనంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమగ్ర శిక్షణలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని 25రోజులుగా సమ్మె చేస్తే మా శిబిరానికి వచ్చి ఆనాటి పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజులలోపు మీ సమస్యలన్నిటిని చాయ్ తాగినంత సేపులో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సమగ్ర శిక్షకులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చాలని వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సమగ్ర శిక్షకులు విజయసింహా, ప్రవీణ్, మజార్, కవిత, ప్రసన్న, రాజేందర్‌లు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

కోయిలకొండ, నవంబరు 29 ప్రభాతవార్త : నేడు రైతు పండుగ కార్యక్రమానికి జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.రవీందర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన కోయిలకొండలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరికివీడు సత్యపాల్ రెడ్డి, పిట్ల శేఖర్, రవి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ సమావేశానికి తరలి వెళ్లేందుకు మండల కేంద్రంలో కార్యకర్తలకు బస్సులు, బైకులు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో రైతు పండుగ కార్యక్రమం జరగడం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో నాయకులు ఎం రామస్వామి, దిలీప్ కుమార్ శర్మ, ఎం. శ్రీనివాసులు, బాలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం ఎస్సై వెల్లడి

ఆత్మకూరు నవంబరు 29 ప్రభాతవార్త : ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ అంశాలపై పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఆత్మకూరు ఎస్సై నరేందర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం రోజు ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తారతమ్మ భేదాలు లేకుండా సత్పురునయాయం చేసేందుకు తాము కృతనిచ్చే ఎంతో పని చేస్తున్నామని అందులో భాగంగానే గడచిన ఆరు నెలల కాలంలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు కేవలం వారం రోజుల వ్యవధిలోనే సీఐఆర్ నంబర్ ట్రేస్ ద్వారా సత్వరమే న్యాయం చేయగలుగుతున్నామని ఆయన వివరించారు. శుక్రవారం రోజు ఆత్మకూరు మండలానికి చెందిన హనుమంతు ఫోను గత నెలలో పోగొట్టుకున్న సందర్భంగా తక్షణమే పోలీస్ స్టేషన్ను అసహ్యించగా యుద్ధ ప్రాతిపదిక చేసి బాధితునికి సెల్ఫోన్ అప్పగిస్తున్నట్లుగా ఎస్సై వెల్లడించారు.

రైతును రాజుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు నవంబరు 29 ప్రభాతవార్త : రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చి రైతన్న రాజుగా మార్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మాజీ అధ్యక్షులు రహమతుల్లా నల్లగొండ శ్రీనివాసులు తదితరులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రైతు సదస్సుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ తదితరులు వస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఆత్మకూరు మండలం నుంచి రైతులు భారీగా తరలి రైతు సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు. గడచిన 70 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా రైతుకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు రైతులు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకు వస్తున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీ అడ్డుకోవడం సరైన విధానం కాదని వారు ఆగ్రహ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లరీ గణేష్ వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన పేట డిఈఓ

పాఠశాలలో భోజనం చేస్తున్న డీఈఓ

మాగనూరు, నవంబరు 29 ప్రభాతవార్త :మాగనూర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను డీఈఓ గోవిందరాజులు సందర్శించారు. శుక్రవారం ఆయన పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనము చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో పాఠశాలలో జరిగినటువంటి విషయాలపై పాఠశాల ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. తర్వాత పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాల విలువలను కాపాడాలని తెలిపారు డీఈఓ గోవిందరాజులు పాఠశాలలోని వంటగదిని, గోదామును పరిశీలించడం జరిగింది.వంటకు సంబంధించిన ప్రతి రికార్డులు పరిశీలన చేశారు.ప్రాంగణంలోని అన్ని విషయాలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు మనోధైర్యం కలిగించే మాటలతో విద్యార్థులకు ఉత్తేజం కల్పించారు.మళ్లీ ఇలాగే పునరావృత్తం అయినట్లయితే తదుపరి చర్యలకు ఉపాధ్యాయులు బాధ్యులు అవుతారని అని హెచ్చరించారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జిసిడిఓ శుభలక్ష్మి

విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించాలి

ఆహారాన్ని తనిఖీ చేస్తున్న సుభలక్ష్మి, ఎమ్మార్వో లక్ష్మి

పెబ్బేరు నవంబరు 29 ప్రభాతవార్త: పెబ్బేర్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి శుభలక్ష్మి అకస్మిక తనిఖీ చేసి సందర్శించారు స్కూల్ కు సంబంధించిన ఫుడ్ అబ్జర్వేషన్ రిజిస్టర్, రిసీవ్డ్ రిజిస్టర్ ,స్టాక్ ఎంట్రీ రిజిస్టర్, స్టాక్ ఇష్యూ రిజిస్టర్, కమిటీ మెంబర్ల రిజిస్టర్, అన్నిట్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యత గల ఆహారం అందించాలని. ఆహార విషయంలో పిల్లలకు అవగాహన కల్పించాలని బియ్యంలో పురుగులు గాని రాళ్లు గాని ఉంటే జాగ్రత్త పడాలని కూరగాయలు కూడా ఎప్పటికప్పుడు తెచ్చి వంట చేయాలని పప్పు దినుసులు ఎప్పటికప్పుడు చూసుకొని ఆహారం చేసి వడ్డించాలని వారు తెలియజేశారు. అలాగే విద్యార్థులు కూడా భోజనం విషయంలో జాగ్రత్త పడాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిసిడిఓ శుభలక్ష్మి, ఎమ్మార్వో లక్ష్మి, కేజీబీవో ప్రిన్సిపాల్ పద్మా రెడ్డి,ఆర్ ఐ రాఘవేందర్ విద్యార్థులు ఉపాధ్యాయునులు తదితరులు పాల్గొన్నారు.

తాండవాసులకు దాహం తీర్చిన అమర్ రెడ్డి

బోర్ మోటార్ ను ప్రారంభిస్తున్న నాయకులు

కొత్తకోట నవంబరు 29 ప్రభాతవార్త : కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామ బట్టి కుంట తండాలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఉండడంతో గ్రామ నాయకులు అమర్ రెడ్డి దృష్టికి గ్రామ నాయకులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అమర్ రెడ్డి సొంత డబ్బుతో తండాలో తాగునీటి సమస్య ఉండకూడదని మోటర్ పైప్ లైన్ వేయించడం జరిగిందని గ్రామ కాంగ్రెస్‌నాయకులు ముస్తఫా తెలిపారు. గత ఐదు సంవత్సరాల కిందట ఇదే తండాకు మోటర్, వీధిలైట్లు, సిసి రోడ్ వేయించారని అలాగే ఎన్నో అభివృద్ధి పనులు వారి సొంత డబ్బుతో చేయించడం జరిగిందని తెలిపారు. అమర్ రెడ్డి ఆదేశాల మేరకు తాండవాసులతో టెంకాయ కొట్టి బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర అసెంబ్లీ ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ ఎండి ముస్తఫా,గ్రామ కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్ గోపి, విష్ణువర్ధన్ రెడ్డి, మన్యం, మహేశ్వర్ రెడ్డి, బాలమియా, వెంకటేష్, గొల్ల గట్టు, సలీం, మహేష్, గోప్రియ నాయక్, శీను నాయక్ నాయకులు మహిళలు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలి
- స్థానిక ఎన్నికలలో గెలుపు గుర్రాలకే టికెట్లు
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే టీఆర్ఎస్ బిజెపి అసత్య ప్రచారాలు
- పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్

అమరచింతలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశవ నాగరాజ్ గౌడ్

అమరచింత నవంబరు 29 ప్రభతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గ్రామాలలో గడప గడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 30న పాలమూరు లో జరిగే రైతు పండుగ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ తో కలిసి కేశం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత ప్రయాణం రైతులకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు 500 కే సిలిండర్ 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు రైతులకు బోనస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో 700 లక్షల కోట్లు అప్పులు చేశారని హరీష్ రావు కేటీఆర్ కవిత లక్ష కోట్ల అవినీతి చేశారని ప్రభుత్వం వారిపై విచారణ జరుపుతుందని ఆయన అన్నారు. గత పాలనలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలకే 51000 వేలు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు. అలాగే అమరచింత మండలంలోని ధర్మాపూర్ బిటి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 2 కోట్లు, నందిమల్ల గ్రామ బీటి రోడ్డు కు 1 కోటి 40 లక్షలు నిధులు మంజూరయ్యాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల కోసం పనిచేసే వ్యక్తులకే టికెట్లు కేటాయిస్తుందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. అలాగే ఈనెల 30న జరిగే రాష్ట్రం ముఖ్యమంత్రి రైతు పండగ సభకు రైతులను భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి ,ఎస్ఎం అరుణ్ కుమార్ ,పోసిరి విష్ణు ,మాజీ ఎంపిటిసి తిరుమలేష్ ,వెంకటయ్య ,హనుమంతు నాయక్ ,లక్ష్మికాంతరెడ్డి ,శ్యామ్,ప్రకాశం వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యాబోధన : ఎంఈఓ మురళీకృష్ణ

ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్న ఎంఈఓ

చిన్నచింతకుంట,నవంబరు29 ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన అందిస్తు న్నామని ఎంఈఓ మురళి కృష్ణ తెలిపారు. శుక్రవారం ఉంద్యాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టెలివిజన్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రూ.25వేలు నిధులు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలో డిజిటల్ తరగతుల కై 24 వేల తో టెలివిజన్ ను కొనుగోలు చేసి విద్యార్థులకు డిజిటల్ తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ భాస్కర్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలకు ఒకే మైదానం ఉండడంతో విద్యా బోధన సరైన పద్ధతులు సాగడం లేదన్నారు .గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఉన్నత పాఠశాల భవనం అసంపూర్తిగా నిలిచి పోవడంతో గ్రామస్తులు సహకరిస్తే పునర్నిర్మాణం చేసుకుందామన్నారు. ఈ సూచన ను అంగీకరిస్తూ పాఠశాల పునర్నిర్మాణానికి గ్రామస్తులు సహకారం అందిస్తామని ముందుకు రావడం సంతోషానిచ్చిందన్నారు.ఈ కార్యక్ర మంలో ఉన్నత పాఠశాల జిహెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి, ఏఏపిసి చైర్మన్ వసంత, ఉపాధ్యాయులు స్వాతి, తిరుపతమ్మ, స్వర్ణలత,శివాని, సిఆర్‌పి విజయ్ సింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై ప్రజలకు కళాకారులు అవగాహన

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఇటిక్యాల నవంబరు 29 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీ పథకాల అమలుపై ప్రజలకు జిల్లా సాంస్కృతిక కళాకారులు ఆటపాటల ద్వారా పథకాల అమలుపై అవగాహన కల్పించారు. శనివారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల పై జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆదేశాలతో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో ఎర్రవల్లి మండలం తహసీల్దార్ నరేష్ ఆధ్యర్యంలో గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే ఎర్రవల్లి మండల కేంద్రం అలాగే కొండేర్,వల్లూరు గ్రామాలలో ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన 6 చాగంటి పథకాలు అమలు గురించి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా పాలనా విజయోత్సవాలను నిర్వహిస్తుండగా ప్రభుత్వం ప్రజలకు అమలు చేసిన 6 గ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో బస్సు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్ పంపిణీ.అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50 వేల ఉద్యోగాల కల్పన, రైతులకు 2 లక్షల రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు ఆటపాట ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల తహసిల్దార్, నరేష్, అధికారులు, ప్రజలు జిల్లా సాంస్కృతిక కళాకారులు ప్రసాద్, భూపతి, రమదేవి, హజరత్, కృష్ణ, స్వామి, కవిత, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

నూతన మండలాలను వెంటనే ప్రకటించాలి: బి రాము

కోయిల్‌కొండ,నవంబరు29 ప్రభాతవార్త : నారాయణపేట నియోజకవర్గంలోని గార్లపాడు, కోటకొండ, కాన్ కుర్తి మండలాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ప్రభుత్వం గతఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ప్రకటించాలని నారాయణపేట జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన టియుఐసి జిల్లా సహాయ కార్యదర్శి ఎదురింటి నరసింహులు తో కలిసి మండల కేంద్రమైన కోయిలకొండలో ఆయన విలేకరులతో మాట్లా డుతు నారాయణ పేట జిల్లా కేంద్రంలో గత ఎన్నికల సమయంలో వేలాదిమంది ప్రజల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని కోటకొండ, కాన్ కుర్తి, గార్లపాడు గ్రామాలను మండల కేంద్రాలుగా ప్రకటిస్తానని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అప్పటి బహిరంగ సభలో ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరము కావస్తున్న ఇంతవరకు మండలాల ఉసేత్తకపోవడం చాలా దారుణం అన్నారు. మండలాల సాధన కోసం ప్రజలు చేస్తున్న దీక్షా శిబిరాల దగ్గరకు నారాయణ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మండలాలను ఇచ్చే బాధ్యత నేనే తీసుకుంటానని హామీ ఇచ్చి సంవత్సరం కావస్తున్న కొత్త మండలాల గురించి పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. సిపిఐ ఎం ఎల్ పార్టీ తరఫున నూతన మండలాల సాధన కోసం పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, అజ్జుపాషా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలి

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మాగనూరు, నవంబరు 29 ప్రభాతవార్త : గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మాగనూర్ తాసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం రోజు ధర్నా నిర్వహించారు. మండల తాసిల్దార్ సురేష్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు సీనియర్ నాయకులు భరత్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడి గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. మాగనూరు మండల కేంద్రంలో ఫుడ్ పాయిజన్ కారణంగా ఏజెన్సీ రద్దు చేయడం అన్యాయం అని ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. రద్దు చేసిన ఏజెన్సీని పునరుద్ధరించాలని, నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం అందివ్వాలని, అవసరమైన గ్యాస్సు సబ్సిడీకి ఇవ్వాలని గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి , కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలి, సామాజిక భద్రత కల్పించాలి మధ్యాహ్న భోజనం నిర్వహణాని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు మైముద ఉమాదేవి సుమిత్ర దండులక్ష్మి సారా గంగమ్మ శాంతమ్మ తిప్పమ్మ నాగేంద్రమ్మ మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బంద్

ఫుడ్ పాయిజన్ ఘటనాలపై సమగ్ర విచారణ జరిపించి, ఘటనలో జరుగకుండా చర్యలు తీసుకోవాలి

మాగనూరు, నవంబరు 29 ప్రభాతవార్త : సెంట్రలైజ్డ్ కిచెన్ పేరుతో మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్ర, ఇస్కాన్,లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు ఆధ్వర్యంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని రాష్ట్ర వ్యాప్తంగా బంద్ పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏక కాలంలో ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు వెలుగు చూస్తూ విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు, మధ్యాహ్న భోజనాన్ని అధిక నిధులు ఇవ్వకపోవడం వంట కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం వల్ల నాణ్యమైన భోజనం అందించడం లేదని దీనివల్లనే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయి.కావున ఈ డిమాండ్ల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 30 న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో బంద్ ప్రకటిస్తున్నామని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలన్ని బంద్‌కు సహకరించాలని విలేకరుల సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ సభ్యులు శివ, పిడిఎస్ జిల్లా సభ్యులు అజయ్, మహేష్ వీరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్

బిజినపల్లి నవంబరు 29 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత లక్ష్యంగా ఎంచుకుని ముందుకు సాగాలని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వెంకటయ్య సూచించారు. పాలెం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ డా. ఎం.వెంకటయ్య మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలంటే విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. విద్యార్థులు ఇంటర్ నుంచే విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో క్రీడలతో ప్రత్యేక గుర్తింపు వస్తుందని వివరించారు. కెవికె కోఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకుంటారని, సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం, హోదా లభిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల న్నారు. పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డా. కె. కళ్యాణి మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసిస్తే మంచి ఉద్యోగాల్లో స్థిరపడవచ్చని తెలిపా రు. జీవితంలో కష్టపడి చదవడం, ఎంచుకున్న లక్ష్యాన్ని విడవకుండా సాధించేంతవరకు పోరాడుతూ ఉండటంతో పాటు జీవితంలో ఏదైనా సాధించగలననే నమ్మకంతో, బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.2061 ధర పలికిన హంస

దేవరకద్ర,నవంబరు 29 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం రైతులు 26 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2061 ధర పలికింది.అతి తక్కువగా రూ.2011 ధర పలికింది.అలాగే 351 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ. 2662 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.2059 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

అథ్లెటిక్ రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్

పోటీలకు దేవరకద్ర విద్యార్థిని ఎంపిక

దేవరకద్ర,నవంబరు 29 ప్రభాతవార్త: దేవరకద్రలోని సివి రామన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటి అథ్లెటిక్ రాష్ట్రస్థాయి షార్ట్‌పుట్ పోటీలకు ఎంపికయింది.స్థానిక సివి రామన్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు

కల్వకుర్తి, నవంబరు 29 ప్రభాతవార్త: సంక్షేమ వసతి గృహాల్లో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం కేవీపీఎస్ బృందం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో వంట చేసే వంట కార్మికులకు 11 నెలలుగా బిల్లులు రాలేదని ఆయనన్నారు. అలాగే మూడు నెలలుగా వంట బిల్లులు ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడా వినతి పత్రాన్ని తహసీల్దార్ ఇబ్రహీం అందజేశారు. కార్యక్ర మంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, జగన్, మండల నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వర్షపాకుల శేఖర్, నాయకులు చంద్రయ్య, పురుషోత్తం ఇంజమూరి డేవిడ్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి

వనపర్తి టౌన్ నవంబరు 29 ప్రభాతవార్త: పెద్దమందడి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందిన పరుశురాం కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. పరుశురాం సతీమణి మాధవి, కుమారుడు నందగోపాల్ యాదవ్ ని ఆయన పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కుమారుడితో పాటు కుమార్తె పూజిత ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ అనంత మద్దిలేటి, నాయకులు సుఖేందర్ రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి, కృపానంద గౌడ్, చంద్రయ్య, కృష్ణయ్య, వెంకటేష్, కురుమన్న తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారమందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు:బీరం సుబ్బారెడ్డి

సరుకులను పరిశీలిస్తున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి

వనపర్తి ప్రతినిధి నవంబరు 29 ప్రభాతవార్త : ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర ఏ బి వసతి గృహాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంట చేసేటప్పుడు తర్వాత వంటగదిని శుభ్రపరచుకోవాలని వంట చేయుటకు, త్రాగడానికి ఫిల్టర్ నీళ్లు మాత్రమే వాడాలని బియ్యం, కూరగాయలు ఇతర సరుకుల నాణ్యతా విషయంలో రాజి పడొద్దు అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు విద్యార్థులను కన్నబిడ్డల్లా మాదిరిగా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. ప్రతి రోజు స్టోర్ రూమ్, కిచెన్ ను వసతి గృహ సంక్షేమ అధికారి పరిశీలించాలని, వంటకు వాడే వస్తువులు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు ఆహారం వండిన తర్వాత ఆ భోజనం ఆహార కమిటీ సభ్యులు తిన్న తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు. ఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్. ఆంజనేయులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగార్జున

కల్వకుర్తి, నవంబరు 29 ప్రభాతవార్త: క్రీడల్లో రాణించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్‌రెడ్డి క్రీడాకారిణిలకు సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని సీబీఎం కళాశాలలో సీనియర్ మహిళల జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమానికి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, కల్వకుర్తి సీఐ నాగార్జునలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి, జిల్లా క్రీడాఅధికారి సీతారాం, మహబూబ్‌నగర్ జిల్లా ఓలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచర్ల జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతో పాటు చదువులో రాణించాలని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించి ముందుకు సాగి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని సీఐ నాగార్జున పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తే గొప్ప అవకాశాలు వస్తాయని అన్నారు. తాను క్రీడాకారుడిగా 3 ఉద్యోగాలు సాధించనని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తే దేశం గర్వించే ఆటగాళ్ళుగా ఎదగవచ్చని సీఐ నాగార్జున పేర్కొన్నారు. క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆటలో అప్రమత్తంగా ఉండాలని సీఐ నాగార్జున సూచించారు. కార్యక్రమంలో కలశాల ప్రిన్సిపాల్ దమయంతి పిడి లు అంజయ్య, పురన్ చంద్, కోచ్ గణేష్, ప్రకాష్ రామన్ గౌడ్ రమేష్ భారతి తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సులో రైతుల అభిప్రాయాలు విన్న మంత్రి

భూత్పూర్, నవంబరు 29, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఏడాది గడుస్తున్న నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో ఈ నెల 28నుంచి నిర్వహిస్తున్న రైతుల పండుగ, రైతు సదస్సు రెండో రోజైన శుక్రవారం నిర్వహించిన రైతు సదస్సులో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పాల్గొని రాష్ట్రం నలుమూలల నుంచి సదస్సుకు హాజరైన సమిష్టి వ్యవసాయం, పండ్లతోటలు, కూరగాయలు, పాడి, పశుపోషణ వంటి సాగులో ఆరితేరిన ఆదర్శ రైతులు, వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తల అభిప్రాయాలు, సూచనల్ని మంత్రి శ్రద్ధగా విన్నారు. పండ్లతోటలు సాగుచేసే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన వినోద్‌కుమార్, పసుపు రైతు సంగారెడ్డికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి, సమిష్టి వ్యవసాయం చేసే నల్గొండ జిల్లా ఏదులకు చెందిన అంజిరెడ్డి, ప్రకృతి సిద్ధమైన సేంద్రీయ వ్యవసాయం చేసే మహబూబ్‌నగర్ జిల్లా కోటకదిరెకు చెందిన జ్ఞానేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ ఆప్ నిర్వహించే కృషివాస్ ప్రతినిధి జగన్నాథ్, మునుగోడుకు చెందిన మధు అనే రైతు సాగు చేసే దొండ రైతుతో పాటు పలువురు రైతుల అనుభవాలు, అభిప్రాయాలు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శ్రద్ధగా విన్నారు. వీరితో వ్యవసాయ శాస్త్రవేత్తలు సుచిత్ర, జగన్నాథ్ తమ అమూల్యమైన అభిప్రాయాలు, సూచనలు చేశారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతులు తమ అనుభవాలను శాస్త్రవేత్తలను మించి వివరిస్తున్నారని కితాబిచ్చారు.

శాంతి పరిరక్షణనే పోలీసుల ధ్యేయం

-స్థానిక పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ వెంకటేశ్వర్లు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

వెల్దండ, నవంబరు 29 ప్రభాతవార్త: శాంతి పరిరక్షణనే పోలీసుల ధ్యేయమని అసాంఘిక శక్తుల పట్ల ఉక్కు పాదం మోపుతామని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ శుక్రవారం కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎవ్వుడు అపరచిత వ్యక్తులను నమ్మవద్దని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఫోన్ ద్వారా కొత్త వ్యక్తులకు బ్యాంకుకు సంబంధించిన వివరాలను తెలుపకూడదన్నారు. అత్యాశకుపోయి దురాశలో పడవద్దని సూచించారు. రోడ్డు ప్రమాద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు, ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎవరైనా ఘర్షణ వాతావరణం సృష్టిస్తే ఎంతటి వారిపై నైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఐ కురుమూర్తి ఉన్నారు.

ఉద్యమ స్ఫూర్తిని నింపి రాష్ట్రాన్ని సాధించిన ఘనుడు కేసీఆర్

- భూమి ఆకాశం ఉన్నంతవరకు కేసీఆర్ పేరు
- మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలి..
- స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి
- దీక్షా దివస్ జిల్లా ఇంచార్జ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు29 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపుతూ అలుపెరగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప ధీరుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని నాగర్‌కర్నూల్ దీక్షాదివాస్ ఇంచార్జ్ మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్‌లు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీ ఆర్ యస్ పార్టీ జిల్లా కార్యాలయం లో శుక్రవారం "దీక్షా దివస్ " కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చచ్చుడో.... తెలంగాణ వచ్చుడో అనే పట్టుదలతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం ద్వారా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి డిసెంబర్ 9న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి చిదంబరం ద్వారా ప్రకటించడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని గడపగడపకు తీసుకువెళ్లి ఎన్నో అవమానాలు నిర్బంధాలను తట్టుకొని ఎదురొడ్డి నిలిచి పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం ద్వారా కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. ఈ భూమి ఆకాశం ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, తెలంగాణ అభివృద్ధి ప్రదాతగా చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారని వారు అన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల దోపిడిని కళ్లారా చూసి మన వనరులు ఉద్యోగాలను దోచుకుపోతున్న తీరును ఎండగడుతూ తెలంగాణ ప్రతి గుండెకు ఉద్యమ స్ఫూర్తిని తీసుకెళ్లడంలో కేసీఆర్ సఫలికృతులు అయ్యారన్నారు. సకలజనుల సమ్మెతో పాటు వినూత్న పద్ధతులలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి కేంద్రం మెడలు వంచి దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కే రాబోయే తరాలకు తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ తో పాటు తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన త్యాగధనులను గుర్తు చేసుకుంటూ ఇలాంటి దీక్ష దీవస్‌లు ప్రతి ఏడాది నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా 2014 ఎన్నికలలో తెలంగాణ సాధించిన టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి ఉద్యమ నేతకు ముఖ్యమంత్రిని చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలది అన్నారు. పదేళ్లలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో ముందు వరుసలో ఉంచారన్నారు. నేడు హైదరాబాద్ నగరాన్ని చూస్తే అమెరికాలోని ప్రధాన పట్టణాలను తలదన్నే విధంగా అభివృద్ధి చేశారన్నారు. ఈ విషయాన్ని విదేశీయులు, దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రముఖులు హైదరాబాద్ పట్టణాన్ని చూసి సంబరపడుతున్నారని వారు గుర్తు చేశారు. విద్యా, ఉపాధి, వైద్య, విద్యా రంగాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన చరిత్ర కేసీఆర్‌దే అన్నారు. హైదరాబాద్ ను ఐటి హబ్‌గా మార్చడమే కాకుండా అన్నిరంగాలను అభివృద్ధి చేశారు అన్నారు. కృష్ణ, గోదావరి నదుల నుంచి రాష్ట్ర నీటి వాటాను దక్కించుకునే విధంగా అనేక ప్రాజెక్టులను నిర్మించి నీటి వాటను రాష్ట్ర ప్రజలకు అందిస్తూ సాగునీటి రంగానికి పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ విముక్తి కోసం ఆమరణ దీక్షతో ఉద్యమ నాయకుడు చరిత్రను లిఖించిన రోజు నవంబర్ 29 అన్నారు.

సీఎం ఈ జిల్లా వాడు అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది...

గతంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు అంటే ఎంతో గర్వంగా చెప్పుకునే వాళ్లమని, ప్రస్తుతం ప్రజా వ్యతిరేక విధానాలు ముఖ్యమంత్రి ధోరణితో రాష్ట్ర ముఖ్యమంత్రి మా జిల్లా వాడు అని చెప్పుకోవడానికి సిగ్గుగా ఉందని మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్ లు అన్నారు. ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే వారి అరాచకాలకు ఇద్దరు బలయ్యారని వారు ఆరోపించారు. మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్యకు ముఖ్యమంత్రి వారి కుటుంబ సభ్యులే కారణమని మరణ వాంగ్మూలం పేరుతో లేఖ రాసి చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి కొండారెడ్డిపల్లికి వెళ్లకుండా పోలీసులతో నిర్బంధాన్ని కొనసాగించారని వారు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాదిలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఎప్పుడు ఎన్నికలు వస్తే ఎప్పుడు ఆ పార్టీకి నాయకులకు బుద్ధి చెప్పాలన్న ధోరణితో ప్రజలు ఉన్నారని వారన్నారు. రాబోయే కాలమంతా బీఆర్ఎస్ పార్టీ దేనిని కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యేలు అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నట్లు ఈరోజు పత్రికలలో వార్తలు వచ్చాయని పార్టీ నాయకులు కార్యకర్తలు సన్నద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జయపాల్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డిలు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా ఉంటూ విజయం సాధించాలని రాష్ట్రంలో జిల్లాలో స్థానిక సంస్థల లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని సమైక్యంగా ఉంటూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఒక కార్యా చరణతో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. మీ విజయం కోసం గ్రామ గ్రామాన తిరుగుతామని కార్యకర్తలకు ధైర్యాన్ని నింపారు.

మారుతున్నరాజకీయమార్పులకు అనుగుణంగా ముందుకెళ్లాలి

రాష్ట్రంలో మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2026 లేదా 2027 లో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయని నాగర్ కర్నూల్ జిల్లాలో అదనంగా రెండు నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. దీంతోపాటు ఎంపీ సీట్లు కూడా పెరిగే అవకాశాలతో పాటు రిజర్వేషన్ల మార్పు కూడా జరగవచ్చని అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త నాయకుడు మారుతున్న రాజకీయ మార్పులకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నాయకులు కార్యకర్తలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయాలని వారు సూచించారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ లు కల్పన భాస్కర్ గౌడ్, ఏడ్మ సత్యం, నరసింహ గౌడ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ హన్మంత్ రావు, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గొలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి విజితా రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్, నరసింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసిలు రాంబాబు, కవి రచయిత వనపట్ల సుబ్బయ్యలతోపాటు జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి మోజులో పడి భర్తను హత్య చేసిన భార్య

- ఆరుగురు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.. - వివరాలు వెల్లడించిన నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

మృతుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 29 ప్రభాతవార్త: ప్రియుడుతో కలిసి కట్టుకున్న భర్తను కడతేర్చిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం కేఎల్ఐ కాలువ వద్ద చోటు చేసుకుంది. ఈ ఘటనపై శుక్రవారం నాగర్‌కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామానికి చెందిన జగదీష్, కీర్తి వీరిద్దరూ 2011 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి 12 సంవత్సరాల కుమారుడు సాయి అక్రంత్, 9 సంవత్సరాల కూతురు ధృతి శరణ్య ఉన్నారు. మృతుడు బిజినపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో కీర్తి, నాగరాజు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. దీంతో ఇరు కుటుంబంలో తరచు గొడవలు చోటు చేసుకునేవి. ఈ విషయంపై పెద్దమనుషుల సమక్షంలో నచ్చచెప్పిన కీర్తి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఎలాగైనా తన భర్త జగదీష్‌ను అడ్డు తొలగించుకోవాలని పథకం రచించింది. ఈనెల 24న ప్రియుడు నాగరాజుతో మందు కలిపిన కళ్ళు తెప్పించి భర్త జగదీష్‌కు తాపించి స్పృహ కోల్పోయిన తర్వాత ప్రియుడి సహాయంతో పక్కనే ఉన్న కెఎల్ఐ కాలువలో ముంచి చంపి అందులో పడేసారు. మరుసటి రోజు 25న కెఎల్ఐ కాలువలో డెడ్ బాడీ కనిపించిందని స్థానికులు బిజినపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నారు. మృతుడి తరపు వారు ఫిర్యాదు చేయడంతో భార్య కీర్తిని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసింది తానేనని అంగీకరించింది. హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసులకు తెలిపింది. ఈ కేసులో శుక్రవారం నిందితులను కీర్తి, నాగరాజు, సాయికుమార్, పద్మ వారికి సహకరించిన కుట్రలో భాగమైన శివ, సుధాకర్లను అరెస్టు చేశారు. రిమాండ్ కు తరలించారు. పరారీలో ఉన్న మోహన్ త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. శారీరక సుఖాలకు అలవాటు పడి కుటుంబాలను నాశనం చేసుకోకూడదని జిల్లా ప్రజలకు డిఎస్పి బుర్రి శ్రీనివాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కనకయ్య, బిజినపల్లి ఎస్సై శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్సవాలు ప్రారంభం

- ఘనంగా ప్రణవపతాకావిష్కరణ పూజ - గీతాజ్ఞాన యజ్ఞం ప్రారంభం

దేవరకద్ర, నవంబరు 29 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలోని నార్లోనికుంటలో శివాంజనేయస్వామి ఉత్సవాలు శుక్రవారం అంగరంగా వైభంగా ప్రారంభమయ్యాయి. డిసెంబరు 1వరకు స్వామి వారి ఉత్సవాలు జరుగనున్నాయి. అందులో భాగంగానే ఉత్సవాల మొదటి రోజు దేవస్థానం ముందు పచ్చని పందిరి వేసి స్వామివారి సన్నిధిలో ప్రణవపతాకావిష్కరణ పూజా కార్యక్రమంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే అఖండదీపారాధన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి మూల విగ్రహాన్ని వెండి ఆభరణాలు, రకరకాల పూలతో అలంకరించారు.

గీతాజ్ఞాన యజ్ఞం ప్రారంభం: శివాంజనేయస్వామి ఉత్సవాలలో భాగంగా దేవస్థానంలో వేదపండితుల అధ్వర్యంలో శివరామకోటి జపయజ్ఞ గీతాజ్ఞానయజ్ఞం సామూహిక గీతావహనం కార్యక్రమాన్నికూడ సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. శివరామకోటి జపయజ్ఞ సర్వాధ్యక్షులు, హైద్రాబాద్‌లోని ఘటకేసర్ ఆత్మభోధ పీఠం సదానంద యోగేశ్వరుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అఖండభజన కార్యక్రమాన్ని కూడ ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విద్యుత్ బల్బులతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చివరి రైతు రుణమాఫీ వరకు కాంగ్రెస్ పార్టీగా పూర్తి బాధ్యత

రైతు ప్రభుత్వంలో రైతులను మోసం చేసే ప్రసక్తే లేదు.. రేపు జరగబోయే రైతు పండుగ సంబరాలను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు నవంబరు 29 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక మిత్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో రైతులకు మేలు చేసే దిశలో ప్రభుత్వం పని చేస్తుందని దాంట్లో భాగంగానే రైతు రుణమాఫీ రైతు బోనస్ గిట్టుబాటు ధర కల్పించి రైతును రాజుగా చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుంది. రైతును రుణమాఫీ చివరి రైతు రుణమాఫీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత అని రాని వాళ్ళు భయపడాల్సిన అవసరమే లేదని కొన్ని తప్పిదాల వల్ల రుణమాఫీ కొంతమందికి మాత్రమే పెండింగ్లో ఉందని అది కూడా త్వరలో పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని వారు తెలియజేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి దానికి తోడుగా 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమని కొనియాడారు ప్రజా ప్రభుత్వంలో రైతును రాజుగా చేసే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులు తొందర పడి బయటి వ్యక్తులకు వడ్లు అమ్ముకొని నష్టపోవద్దని ప్రభుత్వానికి వడ్లు అమ్మాలని వారు తెలియజేశారు. అలాగే రేపు మహబూబ్నగర్ అమిస్తాపూర లో జరగబోయే రైతు పండుగ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

విద్యార్థులకు మెనూ ప్రకారం

నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్, సిఈఓ కాంతమ్మ

గద్వాల, నవంబరు 29 ప్రభాతవార్త : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ బి. యం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ గద్వాల్ ను ఆకస్మికంగా తనిఖీచేసి, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు రోజు వడ్డిస్తున్న భోజనం, వంట సామాగ్రి, కిచెన్ షెడ్, స్టాకు గదులు, స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన బియ్యం, గుడ్లు, కూరగాయలు, పప్పు బియ్యంలను ఇతర సరుకుల నాణ్యతను, వాటి కాలపరి మితిని పరిశీలించారు. మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందజేస్తున్నారా? లేదా? శుక్రవారం మెనూ ప్రకారం ఏం చేశారని వంట సిబ్బందిని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజ నం వడ్డించాలన్నారు. తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకుల ను మాత్రమే వంటకు వినియోగించాలని సూచించారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు సరఫరా చేసినట్లయితే తీసుకోవద్దనారు. ప్రతిరోజూ ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని మెస్ కమిటీ సభ్యులకు తెలి పారు. భోజన నాణ్యతలో నిర్లక్ష్యం చేయొద్దని ఉపాధ్యాయులకు, వంట వారికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది, మెనూ ప్రకారం వడ్డిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ సి. ఈ.ఓ కాంతమ్మ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ భవానీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

మొదటి పేజీ తరువాయి భాగం..

వచ్చే పంటల పట్ల దృష్టిని సారించాలన్నారు.

పాలమూర్‌లో ఆయిల్ కంపెనీ..

వెనకబడిన పాలమూరు జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో ఆయిల్ కంపెనీ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. పాలమూరు జిల్లాకు తనకు 40ఏళ్ల అనుబంధముందన్నారు. జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పాలమూరుకు జీవనాడిగా ఉంటున్నాయన్నారు. పాలమూరు నీటి ప్రాజెక్టుల మంజూరు ప్రక్రియలో తనకు కొంత భాగస్వామ్యముందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో జిల్లా సస్యశ్యామలమైతే రాష్ట్రంలో కరువులేనట్టేనని స్పష్టం చేశారు. పాలమూరు జిల్లా వలసల జిల్లా కాదు.. వలసలకే పాలమూరుకు రావాలని, రాష్ట్రానికి పెట్టుబడి పేట్టేందుకు ఇతర రాష్ట్రాలు, ప్రాంతా లు తహతహలాడే విధంగా చేస్తామని పేర్కొన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయేంద్రబోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎమ్మెల్యేలు జి మధుసూధన్‌రెడ్డి(దేవరకద్ర), యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి(మహబూబ్‌నగర్), అనురుధ్‌రెడ్డి(జడ్చర్ల), వాకిటి శ్రీహరి(మక్తల్), పర్ణికారెడ్డి (నారాయణపేట), మేఘారెడ్డి(వనపర్తి), చిక్కుడు వంశీకృష్ణ(అచ్చంపేట), ఈర్లపల్లి శంకర్(షాద్‌నగర్)లతో పాటు సివిల్ సప్లయ్ కార్పొరేషన్ కమిషనర్ చౌహాన్, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్ సంపత్‌కుమార్, భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచినందుకా

పండుగ సంబరాలు

మొదటి పేజీ తరువాయి భాగం..

గాలికి వదిలేసింది అని అన్నారు. కె.సి.ఆర్ 1లక్ష 63వేల ఉద్యోగాలు ఇచ్చారని మరో 46వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పూర్తి చేస్తే కాంగ్రెస్ మేము ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ఏడాదికి 3లక్షల కోట్ల అధాయముతో అప్పజెపితే కాంగ్రెస్ ప్రభుత్వం పాత 88వేల కోట్ల అప్పుతో కలుపుకుని 4లక్షల 26వేల కోట్ల అప్పు ప్రజల నెత్తిపై మోపిందని విమర్శించారు. వెయ్యి కాళ్ళ జెర్రిలాంటి ఆంధ్ర నాయకులను ఎదిరించి కె.సి.ఆర్ తెలంగాణ సాధించారు. దీక్ష దివస్ సాక్షిగా కె.సి.ఆర్ పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర.జిల్లా నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

- భోజనాన్ని శుభ్రతగా వండి వడ్డించాలి

- రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

వెల్దండ, నవంబరు 29 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల పట్ల ఆశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలు, జడ్పి హెచ్ఎస్ బాలుర, జడ్పిహెచ్ఎస్ బాలికల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల గదులతో పాటు వంట గదులను భోజనం తయారీని పరిశీలించారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందించాలని, భోజనం విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనానికి వాడే వస్తువులు నాణ్యతగా ఉండాలని, నాసిరక నిత్యవసర వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదు వాడితే ఉపేక్షించేది లేదన్నారు. పాఠశాలల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట ఇంచార్జ్ డిఈఓ రాజేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు శెట్టి, ఎంఈఓ చంద్రుడు, కస్తూర్బాగా పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి, జిహెచ్ఎం రవీందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

ఆహార సామాగ్రిని పరిశీలిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చిన

విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

గద్వాల, నవంబరు 29 ప్రభాతవార్త : జిల్లా స్థాయి క్రీడలు, సాంస్కృతిక పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రన్ లోని ఇండోర్ స్టేడియం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయి యందు సంస్కృతిక మరియు క్రీడలు వాలీబాల్ కబడ్డీ కోకో రన్నింగ్ మొదలైన ఆటల పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో బహుమతులతో పాటు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యాక్రమం లో డి.బి.సి.డీ.ఓ. రమేష్ బాబు ,జెడ్పీ సి.ఈ.ఓ కాంతమ్మ,డివైస్ఓ ఆనంద్, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారునికి

సన్మానం చేసిన టిఆర్ఎస్ నాయకులు

కృష్ణ, నవంబరు29 ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఏర్పడ్డాక తొలిసారి నారాయణపేట జిల్లా నుండి తొలిసారి టిఆర్ఎస్ సర్పంచ్‌గా గెలుపొందిన చెవిటోళ్ల అమరేసును టిఆర్ఎస్ నాయకులు సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కోటిరెడ్డి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మాజీ చైర్మన్ నరసింహగౌడ్, ఉమ్మడి మండల జడ్పిటిసిలు పాల్గొన్నారు.

నడిగడ్డ పాదయాత్రలో ఆర్డీఎస్ రైతుల దుస్థితిని

కళ్లారా చూసి కంట తడి పెట్టిన మాజీ సీఎం కేసీఆర్

గద్వాల నవంబరు 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం టిఆర్ఎస్ స్థాపించిన కొత్తలో కేసిఆర్ జోగులాంబ అమ్మవారి ఆలయం నుండి పాదయాత్ర చెపట్టిన సందర్భంగా ఆర్డిఎస్ రైతుల దుస్థిని చూసి కంటతడి పెట్టుకున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ గుర్తు చేశారు. అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో కేసిఆర్ పాదయాత్ర సందర్భంగా పంట పొలాల్లో పనిచేస్తున్న కూలీలు మధ్యాహ్నం భోజనంలో తెల్ల అన్నం, గొడ్డు కారం కలుపుకొని తింటున్న దృశ్యాలు చూసి కేసిఆర్ ఆవేదన చెందారు అన్నారు. ఆర్డీఎస్ అక్రమ రంధ్రాలు ముయాలని డిమాండ్ చేయగా అప్పుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆర్డీఎస్ తూములను బద్దలు కొడతామని చెప్పగా, దానికి స్పందించిన కేసిఆర్ సుంకేసుల బ్యారేజును ధ్వంసం చేసి తుంగభద్ర నీటిని ఆర్డీఎస్ రైతులకు మళ్లిస్తాము అని బైరెడ్డికి హెచ్చరిక చేశారన్నారు. తెలంగాణ కోసం 14 సంవత్సరాలు సకల జనులతో కలిసి ఉద్యమం చేసి కొత్త రాష్ట్రాన్ని సాధించి ప్రజామోదంతో తొలి రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా కేసిఆర్ బాధ్యత లు చేపట్టి బంగారు తెలంగాణ గా మార్చారు అన్నారు. అభివృద్ధిని చుసిన ప్రజలు కేసిఆర్ ను తిరిగి రెండవ సారి ముక్యమంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. అలంపూరు ఎమ్మెల్యే విజయుడు మాట్లాడు తు మాజీ సిఎం కేసిఆర్ 10 యేండ్లలో తెలంగాణను అభివృద్ధి చేస్తే, కాంగ్రేస్ ప్రభుత్వం ఎడాధిలోనే అభివృద్ధి అదొగతి చెసిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చేపట్టిన దివాస్ దీక్ష కార్యక్రమం లో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్సి కర్నె ప్రభాకర్ పాల్గొన్నారు. కర్నె ప్రభాకర్ మాట్లాడుతూ...గత 10 యేండ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలతో పాటు రైతులకు ఉపయోగపడ్డాయి. నేటి కాంగ్రేస్ ప్రభుత్వం కేసీఆర్ ను తిట్టడమే పనిగా రేవంత్ రెడ్డి చేస్తున్నారు. కేసీఆర్ చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులు కాళేశ్వరం, నెట్టంపాడు, కల్వకుర్తి, భీమాకు వచ్చే సాగునిటీనీ రేవంత్ ఆపగలరా అంటూ ప్రశ్నించారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అంటూ జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు హన్మంత్ నాయుడు, మాజీ జడ్పిటీసి శామల మాట్లాడుతు కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో మేము చాల కాలం నుండి పని చేస్తున్నాము అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ తిరిగి రాష్ట్రంలో మూడో సారి అధికారంలోకి వస్తుందన్నారు. దీక్షదివస్ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది వచ్చారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ అంజినేయులుగౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, బి. విజయకుమార్, కుర్వపల్లయ్య లు మాట్లాడుతు ఆరు గ్యాయారంటీలా అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు.

దీక్ష దివాస్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు హన్మంత్ నాయుడు, మాజీ జడ్పిటీసీ శామల, బిఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడు

కట్టుదిట్టమైన భద్రత

మొదటి పేజీ తరువాయి భాగం..

సందర్శించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించి ఏ జిల్లాల వారు, ఏ రూట్ నుంచి వచ్చే వారు ఏ వైపున వాహనాలు నిలుపాలో రూట్ మ్యాప్ తెలిపారు.

పార్కింగ్ ఇలా.. - కామారెడ్డి, జనగామ, మేడ్చల్ మల్కాజిగిరి, సూర్యాపేట, ఖమ్మం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, నల్గొండ, వికారాబాద్, రంగారెడ్డి మీదుగా హైదరాబాద్ నుండి జడ్చర్ల వైపు వచ్చే వాహనాలు జాతీయ రహదారి 44లో జడ్చర్ల ఫ్లై ఓవర్ ఎక్కకుండా ఎడమవైపునకు దిగి కిందకు దిగి, ఫ్లై ఓవర్ క్రింద రైట్ టర్న్ తీసుకొని మహబూబ్‌నగర్ రూట్‌లో వచ్చి పిస్తా హౌస్ దగ్గర బై పాస్ లో లెఫ్ట్ టర్న్ తీసుకుని, బై పాస్ చివరలో లెఫ్ట్ టర్న్ తీసుకొని భూత్పూర్ రోడ్డులో నేరుగా వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ లో నిలుపవలెను.

- మక్తల్, నారాయణపేట నుండి మహబూబ్‌నగర్‌కి వచ్చే వాహనాలు 1టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర రైట్ టర్న్ తీసుకొని, నేరుగా భూత్పూర్ వైపు వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ లో నిలుపవలెను.
- నాగర్‌కర్నూల్ నుండి మహబూబ్‌నగర్ వైపు వచ్చే వాహనాలు, జడ్చర్ల ఫ్లై ఓవర్ కిందనుండి మహబూబ్‌నగర్ వైపు వచి పిస్తా హౌస్ దగ్గర బైపాస్‌లో లెఫ్ట్ టర్న్ తీసుకుని, బై పాస్ ఎండ్‌లో లెఫ్ట్ టర్న్ తీసుకొని భూత్పూర్ రోడ్డు లో లెఫ్ట్ వైపుకు టర్న్ తీసుకొని కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ లో నిలపాలి.
- మహబూబ్‌నగర్ నుండి వచ్చే వాహనాలు 1 టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర వచ్చాక నేరుగా భూత్పూర్ వైపు వస్తూ కొత్త కలెక్టరేట్, మీదుగా అమిస్తాపూర్ శివారులో ఉన్న గిరిధారి వెంచర్ ఎదురుగా వున్న పార్కింగ్ లో నిలుపవలెను. గద్వాల నుంచి వచ్చే వాహనాలు, జాతీయ రహదారి 44 నందు భూత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని భూత్పూర్ పార్కింగ్-2 లో నిలుపవలెను.
- వనపర్తి నుండి కొత్తకోట మీదుగా వచ్చే వాహనాలు భూత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని భూత్పూర్ పార్కింగ్ -2 లో నిలపాలి.- బిజినపల్లి మీదుగా వచ్చే వాహనాలు భూత్పూర్ ఫ్లై ఓవర్ దిగగానే వెంటనే లెఫ్ట్ టర్న్ తీసుకుని భూత్పూరు పార్కింగ్ -2లో నిలుపవలెను.

డైవర్షన్ ఇలా.. జనరల్ ట్రాఫిక్ భూత్పూర్ మీదుగా మహబూబ్నగర్ వెళ్లే వాహనాలన్నీ కూడా మంగళవారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 8 గంటల వరకు భూత్పూర్ మహ బూబ్నగర్ రూట్ లో జడ్చర్ల మీదుగా డైవర్షన్ తీసుకోవాలి. అలాగే మహబూబ్‌నగర్ భూత్పూర్ రూట్ వెళ్లే వాహనాలు బైపాస్, పిస్తా హౌస్, జడ్చర్ల మీదుగా డైవర్షన్ తీసుకోవాలి. పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుం దని ఎస్పీ వెల్లడించారు. భద్రతపరమైన, ట్రాఫిక్ పర్యవేక్షణ చర్యలు అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.

విధుల్లో .. సీఎం సభలో 08ఎస్పీలు, 9మంది ట్రైనీ ఐపీఎస్‌లు, 8మంది అదనపు ఎస్పీలు, 20డీఎస్పీలు, 40సీఐ, ఆర్ఐలు, 95ఎస్సైలు, 380ఏఎస్సైలు, 680 పీసీలు, 180 డబ్ల్యూపీఎ స్, 325 హోంగార్డులు, 267మంది సిటీ ట్రాఫిక్ ఒక గ్రే హౌండ్స్, 2 ప్లాంటూన్స్ టీజీ ఎస్పీలు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉండనున్నారు.

భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి జానకీ

సిబ్బందికి పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

బెటాలియన్ సిబ్బంది మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు వినతి

ఇటిక్యాల నవంబర్ 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా లోగల 10వ బెటాలియన్లో పనిచేస్తున్న సిబ్బందికి సంబందించిన ప్రభుత్వం నుండి పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయించాలని ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి, సీనియర్ నాయకుడు లక్ష్మి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారిని కలిసి పదవ బెటాలియన్ సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రంలో సిబ్బందికి ప్రభుత్వం నుండి అందే టిఏఏఎస్ఎల్ఎస్, ఎస్ఎల్ఎస్, పిఆర్‌సి వంటి బిల్లులు చాలా నెలల నుండి రాక పెండింగులో ఉన్నాయని మాకు రావాల్సిన బిల్లులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళి పదవ బెటాలియన్ సిబ్బందికి పెండింగ్ బిల్లులు మంజూరు చేయించి తమ కుటుంబాలను ఆదుకోవాలని శనివారం సాయంత్రం శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను కలిసి పదవ బెటాలియన్ సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. బెటాలియన్ సిబ్బంది సమస్యలను ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ వారికి హామీ ఇచ్చారు.

బిల్లులు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు వినతి పత్రమిస్తున్న దృశ్యం

బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) కౌశల్ కిషోర్

వనపర్తి ప్రతినిధి నవంబరు 29 ప్రభాతవార్త : బ్యాంకుల్లో అందించే సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డీఎం) కౌశల్ కిషోర్ లు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచనల మేరకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ బ్యాంకుల్లో అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఆర్థిక అక్షరాస్యత సాధించాలంటే పొదుపులతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల ద్వారా ఉండే లబ్ధిని వివరించారు. 20 రూపాయలతో కూడిన ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనతో భీమా చేయించుకుంటే ఆపద సమయాల్లో బాధిత కుటుంబాలకు రూ.2లక్షల వరకు ప్రమాద భీమా సొమ్ము అందుతుందన్నారు. భీమా చేయించుకొని ధీమాగా ఉండాలని అన్నారు. స్మార్ట్ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ భద్రత, డిజిటల్ సేవలపై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. డిజిటల్ లావాదేవీల పద్ధతులతో పాటు, సురక్షిత బ్యాంకింగ్ పద్ధతులు, బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఖాతాదారులకు వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి, ఎస్ ఎస్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి, అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ళు గడచిన తీరని సులభ్‌కాంప్లెక్స్‌ల సమస్య

దేవరకద్ర, నవంబరు 29 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సులభ్‌కాంప్లెక్‌లు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఈ సమస్య వేధిస్తున్న పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. దీంతో ఏళ్ళు గడచిన ఈ సమస్య తీరడంలేదు. ఎవరికి చెప్పుకోలేని ఈ భాదతో ప్రజలు సతమతమవుతున్నారు. దాదాపు 4 మండలాలకు, 30 గ్రామాలకు దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం కూడలిగా ఉంది. అంతేగాకుండా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కలిపే రాయచూర్ అంతరాష్ట్ర రహదారిపై దేవరకద్ర ఉంది. ప్రతి బుధవారం దేవరకద్రలో సంత జరుగుతుంది. సంత రోజు వివిధ ప్రాంతాలనుండి కొన్ని వేలమంది వస్తుంటారు. ప్రతిరోజు వేలమంది ప్రజలు, వ్యాపారస్థులు దేవరకద్రకు వస్తుంటారు. వందలాది వాహనాలు ప్రతిరోజు దేవరకద్ర మీదుగా వెళ్తుంటాయి. అయితే సులభ్‌కాంప్లెక్స్‌లు లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులతో పాటు ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం దేవరకద్రకు వచ్చే ప్రజలు ఈ విషయంలో పడే అవస్థలు అన్నిఇన్నికావు.

-ఆ బాధ వర్ణనాతీతం..

ఎన్నో ఏళ్ళుగా దేవరకద్ర పాత, కొత్త బస్టాండుల వద్ద సులభ్‌కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు, వ్యాపారస్థులు మొరపెట్టుకొంటున్నారు. కాని వీరి మొర ఆలకించే నాథుడేకరువయ్యారు. సులభ్‌కాంప్లెక్స్‌లు లేకపోవడంతో అత్యవసపరిస్థితులలో డబ్బాల మాటుకు, చెట్లమాటుకు వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ విషయంలో మహిళలు పడే వస్థలు వర్ణనాతీతం. ఇలా బయటకు వెళ్లడానికి ఇష్టపడని వారు పనులు వదులు పెట్టుకొని ఇంటికి వేళ్ళాల్సిందే. కావున స్థానిక పాత, కొత్త బస్టాండుల వద్ద సులభ్‌కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉంది. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రైతు పండుగకు సీఎం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పాలమూరు జిల్లా వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఇప్పటికే పలుమార్లు సీఎం చెప్పిన నేపథ్యంలో రైతులు జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోటిరెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి

నివాళులర్పిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే

ఇటిక్యాల నవంబరు 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని ధర్మవరం గ్రామానికి చెందిన కోటిరెడ్డి (33) శనివారం ఉదయం 9 గం.ల సమయంలో తన వ్యవసాయ పొలానికి వెళ్ళగా అక్కడే గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వె